క్లుప్తంగా

డీఆర్‌డీఏ ఉద్యోగిని మృతి

రొంపిచర్ల: మండలంలోని బెహరావారిపాలెం గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో సీసీగా పనిచేస్తున్న పి. శ్రీలక్ష్మి (40) అనారోగ్యంతో మృతి చెందింది. శ్రీలక్ష్మి భౌతికకాయాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలు నాయక్ సందర్శించి నివాళి అర్పించారు. శ్రీలక్ష్మి కుటుంబానికి రూ.25 వేల రూపాయలను అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. పీడీ వెంట డీపీఎం హనుమానాయక్, ముప్పాళ్ళ, రొంపిచర్ల మండలాల్లో పనిచేస్తున్న వైఎస్సార్ క్రాంతి పథకం సిబ్బంది, సీసీలు ప్రసాద్, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

హుస్సేన్ సమస్యను వెంటనే పరిష్కరించండి



నరసరావుపేట: పట్టణంలోని ప్రకాషనగర్ 12వ వార్డులో నివాసం ఉంటూ అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ దరియా హుస్సేన్‌కు వెంటనే పింఛన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివారెడ్డి కోరారు. గురువారం వార్డులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన ఆయన హుస్సేన్ ఇంటిని స్వయంగా సందర్శించి పరామర్శించారు. పలుమార్లు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా మంజూరు చేయలేదని, ఇల్లు గడవక ఇబ్బంది పడుతున్నామని కుటుంబసభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే సంబంధిత అధికారులకు స్వయంగా ఫోన్ చేసి వారి సమస్య తక్షణమే పరిష్కరించాలని కోరారు. హుస్సేన్‌కు వికలాంగుల ధ్రువీకరణ పత్రం అందజేస్తామని హామీ ఇచ్చారు.

బాబూ జగ్జీవన్‌రామ్ అడుగుజాడల్లో నడవాలి

వినుకొండ(నూజెండ్ల) : భారతదేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన బాబూజగ్జీవన్‌రామ్ అడుగుజాడల్లో అందరూ నడవాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. బాబూజగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన స్థానిక నరసరావుపేట రోడ్డులోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా భారతీయ రాజకీయాల్లో తనదైన ముద్రవేసుకున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గుండాల స్వెనోమ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బేతం గాబ్రియేలు, కౌన్సిలర్లు షేక్ షకీలా, పాపసాని బ్రహ్మయ్య, నంది నరసింహారావు, మాజీ ఎంపీపీ ములకా రామతులసిరెడ్డి, జాషువా సమాఖ్య అధ్యక్షులు చిలకల జాన్‌సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబూ జగజ్జీవనరామ్‌కు ఘన నివాళి

నరసరావుపేట: దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవనరామ్‌కు వైఎస్సార్‌సీపీ ఎస్సీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. జగజ్జీవనరామ్ 37వ వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాలను అనుసరించి పల్నాడురోడ్డులోని ప్రభుత్వ హాస్పిటల్‌కు ఎదురుగా ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను తలుచుకున్నారు. మాజీ ఉప ప్రధానిగా, కేంద్ర కార్మికశాఖ, రక్షణ శాఖ మంత్రితో పాటు పలు ఉన్నతమైన పదవులు అలంకరించి బడుగు బలహీన వర్గాలు ఆర్థిక ఎదుగుదలకు ఎంతో కృషిచేశారని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల ఎజ్రా, మాజీ కౌన్సిలర్ కోనంకి మత్తయ్య, గోపిరెడ్డి యువసేన అధ్యక్షుడు పంగులూరు విజయ్‌కుమార్, ఎస్సీ సెల్ కన్వీనర్ మల్లెల అశోక్, మందపాటి రాజేష్, దామవరపు రాఘవులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



శావల్యాపురం: మండలంలోని కారుమంచి గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శానంపూడి గ్రామం ఎస్సీ కాలనీవాసులు కలుపుకూరి దయకర్ సారథ్యంలో 10 కుటుంబాలకు చెందిన వారందరు టీడీపీను విడిచి వైఎస్సార్ సీపీలోకి గురువారం చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు సారథ్యంలో 10 కుటుంబాలకు చెందిన వారందరికీ పార్టీ కండువలు కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ భీమని అంకారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల కుట్రలు ప్రజలే తిప్పికొడతారు

- ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే మేమంటున్న ప్రజలు
- అభివృద్ధి, సంక్షేమంతో అన్ని వర్గాల్లో సంతోషం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని



తుర్లపాడులో లబ్ధిదారులకు పత్రాన్ని అందజేస్తున్న మంత్రి విడదల రజిని

యడ్లపాడు(నాదెండ్ల): ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలనపై ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలే తిప్పికొట్టి మరోదఫా వైఎస్సార్‌సీపీని దీవించేందుకు సిద్ధంగా ఉన్నారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. తుర్లపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం రెండో రోజు నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. ఎస్సీ, ఓసీ కాలనీల్లో పర్యటించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలౌతున్న తీరును ప్రజలతో ముచ్చటిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిట్లోకి తెచ్చారన్నారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా అన్ని పథకాలను ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన చేశారన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లతో అన్ని పదవుల్లో మహిళా సాధికారత సాధించేలా అడుగులు వేయించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు నామినేటెడ్ పదవుల్లో, ఇతర ప్రభుత్వ పదవుల్లో పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించారన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు వైఎస్సార్ సామాజిక భద్రతా పించన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రావూరి వేణు, ఉపసర్పంచ్ చాగంటి శ్రీధర్, చిలకలూరిపేట మార్కెట్ యార్డు చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, ఎంపీపీ పిడతల ఝాన్సీ, దయాసాగర్, యడ్లపాడు సొసైటీ చైర్మన్ శివరామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు వడ్లాని అంకమ్మరావు, పార్టీ నాయకులు గంటా శంకర్, వడ్లాని రాజేశ్వరరావు, సతీష్‌చంద్ర, బొప్పూడి కృష్ణమూర్తి, జి.నాగయ్య, సాంబయ్య, జంగా ప్రసన్న, వెంగలరాయుడు, కొప్పుల శ్యామ్‌పాల్, చిలకలూరిపేట పార్టీ అధ్యక్షుడు తలహాఖాన్, మస్తాన్‌వలి, హరిబాబు, వల్లూరి కోటేశ్వరరావు, పావులూరి శ్రీనివాసరావు, గద్దె పాండురంగారావు, పాపారావు, అల్లడి సురేష్, పచ్చలమంబా, నాగయ్య పాల్గొన్నారు.

జంతు ప్రేమికులు జాగ్రత్తలు తీసుకోవాలి



శిబిరాన్ని ప్రారంభించి బ్రోచరు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నరసరావుపేట: జంతువులను ప్రేమిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటే వాటి వలన జంతు ప్రేమికులకు ఎటువంటి వ్యాధులు రావని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ జ్యూనోసిస్‌డే సందర్భంగా పెద్దచెరువులోని పశుసంవర్ధకశాఖ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జ్యూనోసిస్‌డేకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఫ్రెంచ్ శాస్త్రవేత్త లూయీ పాస్టర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఒక శునకానికి యాంటీ రేబీస్ వ్యాక్సిన్ వేసి పశువైద్యశాలలో ఏర్పాటుచేసిన ఉచిత రేబీస్ వ్యాక్సిన్ కేంద్రాన్ని ప్రారంభించారు. కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డి, ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ ఇయం.స్వామి పాల్గొన్నారు.

మాల మహానాడుకు నూతన కమిటీ

ఈపూరు: మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్‌కుమార్, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్‌పాల్ ఆదేశాల మేరకు ఈపూరు మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా పెనుమాల గోపి, ప్రధానకార్యదర్శిగా మేకల ఆంథోని, కోశాధికారిగా గుడిపూడి వెంకటేష్, యూత్ అధ్యక్షునిగా గుమ్మ వినయ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు, ఈపూరు మండల అధ్యక్షునిగా పెనుమాల వెంకట్రావు చేతుల మీదుగా నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని మాలల సమస్యలపై ప్రతి ఒక్కరినీ చైతన్యవంతులు చేయాలని, ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు వేసి ఉద్యోగ, విద్యార్థి, మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు విజయ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొమ్మతోటి కృపయ్య, గౌరవాధ్యక్షులు దార్ల ఎర్రయ్య పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్‌గా డాక్టర్ రజాక్

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ వైద్యశాల) సూపరింటెండెంట్‌గా డాక్టర్ రజాక్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ బుచ్చిబాబు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొంది గుంటూరు జీజీహెచ్‌కి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో డాక్టర్ రజాక్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

జగనన్న సురక్షతో సమస్యలకు పరిష్కారం



నరసరావుపేటలో పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



సాతులూరులో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందిస్తున్న ఎంపీపీ తలతోటి రాణి



కర్లకుంటలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎండీవో మాధ్యుబాబు

- 12, 28 వార్డుల పర్యటించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి
- లబ్ధిదార్లకు రేషన్‌కార్డులు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

నరసరావుపేట: జగనన్న సురక్ష కార్యక్రమంతో సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. పట్టణంలో గురువారం మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్ అధ్యక్షతన 12వ వార్డు ప్రకాష్‌నగర్‌లోని బాపనయ్యనగర్, 28 వార్డు పాతూరు సచివాలయాల వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. 12వ వార్డులో సంక్షేమ పథకాలు ద్వారా రూ. రూ.8.39 కోట్లు లబిదారులకు అందజేయ గా, అలాగే 28వ వార్డులో సంక్షేమ పథకాల ద్వారా రూ.3.32 కోట్లు అందజేశామన్నారు. పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, మున్సిపల్ ఇంజినీర్ డి.శ్రీనివాసరావు, ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ ఇయం.స్వామి, మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు అత్తలూరి వెంకటేశ్వర్లు, వార్డు ఇన్‌చార్జీలు కురుగుంట్ల కోటిరెడ్డి, గంటినపాటి గాబ్రియేలు, వంకా శ్రీనివాసరెడ్డి, అత్తలూరి శ్రీకృష్ణ, బీసీసెల్ పట్టణ అధ్యక్షుడు అచ్చిశివకోటి, సాని కొమ్ము కోటిరెడ్డి, హాలీవుడ్ రఘు, దానారెడ్డి, స్వర్ణ పెదరామిరెడ్డి పాల్గొన్నారు.

సాతులూరులో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

నాదెండ్ల: ప్రజలకు ఏది అవసరమో అది అందించినపుడే ఆ ప్రజలు ఎల్లప్పుడూ ఆ నాయకుడిని దీవిస్తారని ఎంపీపీ తలతోటి రాణి చెప్పారు. మండలంలోని సాతులూరు 1వ సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రా లు అందించారు. సచివాలయం పరిధిలోని 1240 గృహాలకు గాను గడిచిన పది రోజులుగా 960 గృహాలను వలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది సందర్శించారు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అవసరమంటూ సుమారు 250పైగా లబ్ధిదారులు కోరగా, వారికి ఆయా పత్రాలు సిద్ధం చేసి అందించారు. జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాలుగేళ్ల పాలనలో సగటున ఒక్కో కుటుంబానికి రూ.5-6 లక్షల మేర లబ్ధి చేకూరిందన్నారు. వ్యవసాయాధికారి ఎ.హరిప్రసాద్ కౌలు రైతులకు రుణ అర్హత కార్డులను నాయకులు, అధికారుల చేతుల మీదుగా అందించారు. ఎంపీటీసీ పాటిబండ్ల రాజేశ్వరి, బండారు శ్రీవరప్రతాప్, మండల జగనన్న సురక్ష కన్వీనర్ అల్లడి రవికుమార్, తహసీల్దార్ ఏవీ రమణ, ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్, గణపవరం, నాదెండ్ల సొసైటీల అధ్యక్షులు మంగు ఏడుకొండలు, కురుకుంట్ల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ వింధ్యారాణి, పార్టీ నాయకులు మద్దూరి కోటిరెడ్డి, గద్దె కోటేశ్వరరావు, ఆంజనేయులు, పాటిబండ్ల శేఖర్ పాల్గొన్నారు.

11 రకాల సేవలు ఉచితం

బొల్లాపల్లి: జగనన్న సురక్ష పథకం ప్రతిష్ఠాత్మకమైన గ్రామ వలంటీర్లు సహకారంతో సచివాలయ సేవల ద్వారా 11 రకాల సేవలు ఉచితంగా అందజేయడంలో భాగంగా ఈ పథకం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని ఎంపీపీ బత్తిరాములు అన్నారు. మండలంలోని రేమిడిచర్ల, బొల్లాపల్లి గ్రామ సచివాలయాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న నేతృత్వంలో సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందాయని, ఇంకా ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారికి సంక్షేమంతో పాటు 11 రకాల సేవలు ఉచితంగా జగనన్న సురక్షలో లబ్ధిదారులకు అందజేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. తహసీల్దార్ ఏవీ సుధాకర్ మాట్లాడు తూ వారం రోజుల పాటు సర్వే చేసి సేకరించి అర్జీలతో అర్హులైన వారికి న్యాయం చేశామని తెలిపారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ షేక్ జిలానీ బాషా మాట్లాడుతూ జిల్లాలోనే బొల్లాపల్లి మండలంలోని గ్రామ సచివాలయాలు అర్జీల సేకరణలో ప్రథమ స్థానంలో నిలిచాయని, అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. గ్రామ సర్పంచ్ శిఖా జ్యోత్స్న, వడితే బ్రహ్మనాయక్, ఎంపీపీ బత్తిరాములు, జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ బి. గోవిందునాయక్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బి.గురవయ్య, గృహసారథులు, పార్టీ నాయకులు, మన్నెయ్య, కృష్ణానాయక్, లక్ష్మారెడ్డి, గురవయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

రొంపిచర్లలో...

రొంపిచర్ల: మండలంలోని గోగులపాడు, కర్లకుంట గ్రామాల్లో గురువారం జగనన్న సురక్షా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. గోగులపాడు గ్రామంలో తహసీల్దార్ అంకారావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, కర్లకుంట గ్రామంలో ఎండీవో మాధ్యుబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రెండు గ్రామాల్లో 458 అర్జీలు రాగా, వాటన్నింటినీ అక్కడికక్కడే పరిష్కరిస్తూ ధ్రువపత్రాలను జారీ చేశారు. గోగోగులపాడు గ్రామంలో 193 అర్జీలు, కర్లకుంట గ్రామంలో 265 అర్జీలు వచ్చాయి. కార్యక్రమాల్లో ఈవోపీర్డీ విజయరాము, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కోటేశ్వరరావు, నాసరరావు, నాయకులు వీరారెడ్డి సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి- సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- కారుమంచిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం



కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరావు

శావల్యాపురం: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గురువారం మండలంలోని కారుమంచి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మొదట రోజు ప్రారంభించారు. తొలుత 173వ రోజు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లి ఖార్జునరావులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకొని నవరత్నాల బుక్‌లెట్‌ను అందజేసి లబ్ధిని వివరించా రు. కారుమంచి గ్రా మంలో గత మూడు సంవత్సరాల హయంలో రూ.14 కోట్లు సంక్షేమ పథకాల రూపంలో లబ్ధిదారులకు మంజూరు చేశామన్నారు. అలాగే అభివృద్ధి పనులు రూ.3 కోట్లు పనులు చేసినట్లు చెప్పారు. అన్నీ వర్గాల పేద ప్రజలకు పార్టీలకు కులమతాలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలన్నారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, సర్పంచ్ మల్లాపరపు విశ్రాంతం, ఈపూరు మార్కె ట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబశివరావు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ భీమని అంకారావు, వైఎస్సార్ సీపీ నాయకులు వుట్ల సుబ్బారావు, కొణింగి వీరాస్వామి, షేక్ అక్బర్, పాతకోట నాగుర్, బొల్లా పేర య్య, మండలపు సురేష్ ఎంపీటీసీ సభ్యులు మల్లావరపు బాబురావు, మండల కోఆర్డినేటరు పాపసాని సురేష్, తహసీల్దారు షేక్ జాన్‌సైదులు, ఎంపీడీవో పి. సీతారామయ్య, విద్యుత్ ఏడీఏ భవనం వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మిగులు భూమి పంపిణీ చేయాలి

యడ్లపాడు(నాదెండ్ల): మండలంలో సుమారు 150 ఎకరాల మిగులు భూమి ఉందని, వీటిని ఎస్సీ ఎస్టీలకు పంపిణీ చేయాలని ఏపీ గిరిజన సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనునాయక్ కోరారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని, పల్నాడు జిల్లా కలెక్టర్, మండల రెవిన్యూ అధికారులకు వినతిపత్రాలు అందించామన్నారు. గురువారం బోయపాలెంలోని ఎస్సీ, ఎస్టీలతో సమావేశం నిర్వహించారు. వి శ్రీనునాయక్, ఆర్ శివానాయక్, నాగేశ్వరరావు, పాములు నాయక్, శివనాయక్, గోపీనాయక్, శేఖర్‌నాయక్, లక్ష్మణనాయక్ పాల్గొన్నారు.